# కొత్త రాజకీయ శక్తిగా ముందుకు వస్తున్నాం

**సర్వోదయ తెలంగాణ లక్ష్యం – 'పాంచజన్యం' అజెండా**

తెలంగాణ సాధన తర్వాత రాష్ట్రం సర్వోదయ దిశగా పయనించాలని భావించామని, ఇప్పుడు అదే లక్ష్యంతో రాజకీయంగా ముందుకు వస్తున్నామని కవిత పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపడమే తమ లక్ష్యమని, ఇందుకోసం "పాంచజన్యం" పేరుతో ఐదు కీలక అంశాలను రూపొందించామని వివరించారు. శ్రీకృష్ణుడు అధర్మంపై యుద్ధం చేయడానికి మోగించిన పాంచజన్యం శంఖాన్ని స్ఫూర్తిగా తీసుకున్నామని చెప్పారు. ప్రతిపక్షంగా ఉన్నా, అధికారంలోకి వచ్చినా ఈ ఐదు అంశాల అమలుపై కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

**విద్య, వైద్యం – ప్రజలపై భారీ భారం**

రాష్ట్రంలోని చాలా కుటుంబాలు తమ ఆదాయంలో 60 శాతం వరకు విద్య, వైద్య ఖర్చులకే వెచ్చించాల్సి వస్తోందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలకు సేవింగ్స్ ఉండక, అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్పటికీ, 75 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ సంస్థల్లోనే చదువుతున్నారని గుర్తు చేశారు. అలాంటి వారికి కూడా పూర్తిగా ఉచిత విద్య అందించేలా తమ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

వైద్య రంగంలో కూడా ప్రజలపై ఆర్థిక భారం అధికంగా ఉందని, ఆరోగ్యశ్రీ పథకం పరిమితులను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు డబ్బులు లేక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఎన్ని లక్షలు ఖర్చైనా సరే ప్రజల ప్రాణాలను కాపాడటంలో ప్రభుత్వం వెనుకడుగు వేయకూడదని ఆమె స్పష్టం చేశారు.

**రైతుల సమస్యలు – కొనుగోలు కేంద్రాలపై విమర్శలు**

రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ, కొనుగోలు కేంద్రాలు సమయానికి ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పండించిన ధాన్యాన్ని విక్రయించడానికి రైతులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఎగుమతి చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ధాన్యం ఎగుమతులకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఒక రైతు కొనుగోలు కేంద్రం వద్దే నాలుగు రోజులుగా వేచి ఉండి, చివరకు అక్కడే కుప్పకూలి మరణించిన ఘటనను గుర్తుచేస్తూ, రైతుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ముఖ్య లక్ష్యాల్లో ఒకటని తెలిపారు.

**ఉపాధి, యువత – కొత్త అవకాశాలపై హామీ**

రాష్ట్రంలో ఉపాధి పరిస్థితి దారుణంగా మారిందని కవిత విమర్శించారు. యువత ఆశయాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని అన్నారు. విదేశాల్లో యువతకు ప్రోత్సాహం ఇచ్చి వారిని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారని, అదే విధంగా తెలంగాణలో కూడా చేయాల్సిన అవసరం ఉందన్నారు. జెన్–జీ యువతపై తనకు విశ్వాసం ఉందని, వారి ఆలోచనలకు ప్రభుత్వం అండగా నిలవాలని భావిస్తున్నామని చెప్పారు. 18--45 ఏళ్ల మధ్య వయస్సు గల యువతకు 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు అందించి, వారిని ఉద్యోగ దాతలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రం నుంచి కూడా గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు రావాలని ఆకాంక్షించారు.

అదనంగా, నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీపై తమ వద్ద స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

**సీనియర్ సిటిజన్లు, వికలాంగుల సమస్యలు**

దేశంలో సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక శాఖ అవసరమని కవిత అభిప్రాయపడ్డారు. వారి హక్కులపై పోలీసులకు కూడా సరైన అవగాహన లేదని అన్నారు. రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శించారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించకపోవడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**సామాజిక న్యాయం – అన్ని వర్గాలకు సమాన అవకాశాలు**

సామాజిక న్యాయం తమ ఐదో ప్రధాన అంశమని పేర్కొన్న కవిత, అగ్రవర్ణాల్లోని పేదలు, వికలాంగులు, మాజీ సైనికులు, ఇతర వెనుకబడిన వర్గాలకు ఇళ్లు నిర్మించడం కూడా సామాజిక న్యాయమేనని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు.

ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. బీసీల కోసం ప్రకటించిన నిధుల్లో కొంత మాత్రమే వినియోగిస్తున్నారని, మైనార్టీలకు హామీ ఇచ్చిన సహాయం కూడా పూర్తిగా అందడం లేదని విమర్శించారు.

**మహిళల భద్రత, చట్టవ్యవస్థపై ఆందోళన**

రాష్ట్రంలో మహిళలపై నేరాలు పెరిగాయని కవిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది సుమారు 2 వేల అత్యాచార కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. రోజుకు సగటున 7 అత్యాచారాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, మహిళల భద్రతపై ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

పోలీసు దౌర్జన్యాలు, కమ్యూనల్ హింస కూడా పెరిగిపోయాయని ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం స్పందించడంలో నిర్లక్ష్యం చూపుతోందన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు, పోరాటానికి పిలుపు**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని కవిత విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేశారని ఆరోపించారు. ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే న్యాయ సహాయం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల కోసం నిరంతర పోరాటం చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వెనక్కి తగ్గమని కవిత స్పష్టం చేశారు

## బోనస్ ... బోగస్ ఖాతాల్లోకి..!

సొసైటీల పాలకవర్గాల కాలపరిమితి ముగిసినప్పటికీ అక్కడ ఇప్పటికి మాజీలదే హవా నడుస్తోంది. ఆయా సొసైటీలకు సహకార శాఖకు సంబంధించిన అధికారులు పర్సన్ ఇంచార్జిలుగా ఉన్న వారిని డమ్మీగా చేసి ఈ వ్యవహారానికి తెర లేపారు. కొందరు రైతులు తమ ఖాతాల్లోకి వచ్చిన డబ్బులను సొసైటీ వారు తిరిగి ఇవ్వాలని కోరితే ఇవ్వక ఎదురు తిరిగిన వారు కొందరైతే మరికొందరు ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఉప్పందించారు. గత సీజన్ లో పాలకవర్గాల హయంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం సొసైటీలకు పర్సన్ ఇంచార్జిలుగా అధికారులే ఉండగా ధాన్యం అమ్మని రైతుల ఖాతాల్లోకి బోనస్ డబ్బులు ఎలా జమ చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికంగా సొసైటీల సీఈవోలు ట్యాబ్ ల ఎంట్రీలోనే దానికి ఆజ్యంపోశారిని చెప్పాలి. సన్నవడ్లకు ప్రభుత్వం చెల్లించే బోనస్ ను అప్పనంగా నొక్కేయాలని చేసిన ప్రయత్నాలు రైతుల ద్వారా వెలుగులోకి వచ్చాయి. ఈ విషయంపై జరుగుతున్న విచారణలో బాధ్యులపై చర్యలు ఉంటాయా? లేవా అన్న? సంశయాలు వ్యక్తమౌతున్నాయి. గతంలో కోటగిరి మండలంలో జరిగిన బోనస్ డబ్బులు బోగస్ ఖాతాల్లోకి చేరిన వ్యవహారంలాగే మరుగునపడుతుందా అన్న చర్చ మొదలైంది. ప్రధానంగా అధికార పార్టీ నేతలే విచారణను అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో ప్రభుత్వ సొమ్మును తమ ఖాతాల్లోకి వేసుకున్న అధికారులను రక్షించే ప్రయత్నం జరుగుతుందన్న విమర్శలు వస్తున్నాయి.

## అధికారుల కమిటి నివేదిక ఆధారంగా

## పీఆర్సీపై నిర్ణయం

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ఇది స్నేహపూర్వకమైన ప్రభుత్వమని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదని ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన డిమాండ్లపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, జూన్ 1 లోగా ఆరోగ్య భద్రత కార్డులను అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పనిచేస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు.

"ఉద్యోగుల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నాం.

ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీఖున వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు. "ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించాం. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం నిర్వహించాం. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తిచేశాం. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కార్డుల ప్రతిపాదనపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ రెండేళ్లలో ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టాం" అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

**ఉద్యోగ జేఏసి తలపెట్టిన నిరసన కార్యక్రమాల ఉపసంహరణ**

సంఘాల డిమాండ్లపై స్పష్టతనిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సీఎం నేతృత్వంలో చాలావరకు ఉద్యోగుల సమస్యలను ప్రజా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేసుకున్నారు. ఈ నెల 5 న తలపెట్టిన నిరసన కార్యక్రమంతో పాటు అన్ని రకాల నిరసన కార్యక్రమాలను ఉపసంహరించుకున్నట్లు ఉద్యోగుల సంఘాల నేతలు ప్రకటించారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు మారం జగదీష్, వి. లచ్చి రెడ్డి, ఏలూరి శ్రీనివాస రావు, జి. శ్రీనివాస్ రెడ్డి, పి. దామోదర్ రెడ్డి, జి. సదానందం గౌడ్, వి. రవీందర్ రెడ్డి, వి. రాజశేఖర్, కె. రామకృష్ణ, ఎస్. రాములు తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ రాక తెలంగాణలో బిజేపికి పునాదుల కోసమే







నిజామాబాద్, బతుకమ్మ :పశ్చిమ బెంగాల్, బిహార్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో బిజేపిని గెలిపించిన నరేంద్రమోడి తెలంగాణలోకి రావడానికి అధికార పునాదుల కోసమే అని నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణ పర్యటనలో భాగంగా ఈ నెల 10న పరేడ్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. శనివారం రాత్రి నగరంలోని కోటగల్లి మైసమ్మ వీదిలో కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజుర్ నగర్ మాజీ ఎమ్మెల్యే సానంపుడి సైదిరెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎంపి అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ తెలంగాణలో అక్క చెల్లెల్లను కేసిఆర్ సీయంగా రెండు సార్లు రేవంత్ రెడ్డి ఒక్కసారి మోసం చేసిండు అని ప్రధాని మోడికి చెప్పిన..ఎన్నిసార్లు మోస పోయిన వారికి ఓటు వేసినారు. ఈ సారి మాత్రం మహిళలు బిజేపి ఓటు వేస్తారని నమ్ముతున్నాను. ప్రధానీ మోడి దేశంలోని మహిళలకు కేజి టూ పిజీ ఉచిత విద్యా అందించడానికి సంకల్పం తీసుకున్నారు. డబుల్ బేడ్ రూం అని మోసం చేసిండు.. పీజు రియెంబర్స్ మెంట్ ను బంద్ పెట్టిండు కేసిఆర్.. జాబ్ క్యాలండర్ అని ప్రతి సంవత్సరం ఇచ్చేది బంద్ పెట్టిండు. ఆరోగ్య బీమాను బంద్ పెట్టిండు. ప్రభుత్వ స్కూల్ మూసిండు. వరి వేస్తే ఉరి అని వ్యవసాయం దండగ అన్నాడు. అన్ని బంద్ పెట్టిండు కాని రెండు వేల పించన్ ఇచ్చిండు. కాని 2023?లో కేసిఆర్ ను ఓడించినారు.

రాష్ట్రంలో బిజేపి అధికారంలో వచ్చే వరకు మన కోట్లాట అగదు. రేవంత్ రెడ్డి ప్రజలను ఇందిరమ్మ ఇండ్లు అని మోసం చేసిండు. కళ్యాణ లక్ష్మికి తోడు తులం బంగారం అని మోసం చేసిండు.. స్కూటిలు ఇవ్వలేదు... నాలుగు వేల పించన్ అని మోసం చేసిండు. కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేస్తా అని రేవంత్ మోసం చేసిండు. కేసిఆర్ కోటి ఎకరాలను సస్యశ్యామలం చేస్తా అని మోసం చేసిండు. తెలంగాణ ప్రజలు కేవలం అవినీతిని మాత్రమే చూసిండు. కేంద్రంలో బిజేపి అధికారంలోకి వచ్చిన రామగుండం ఎర్పాటు చేసి ప్రారంబించాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఎప్పుడు ప్రారంభిస్తారు.. బిజేపి అధికారంలోకి వచ్చిన తరువాత జాతీయ రహదారులు చూడండి.. రాబోయే రెండు నెలల్లో నిజామాబాద్ రైల్వే స్టేషన్ చూడండి. గవర్నమెంట్ ఆస్పిటల్ లో డాక్టర్ లు లేరు.. ఎప్పుడు కులిపోతుంది అని భయపడుతున్నాం. బస్ స్టాండ్ ఎమైన చేసిండా. వికలాంగులను మహిళలను రేవంత్ రెడ్డి మోసం చేసిండి. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్ అడుగు పెట్టరాదు.. డ్వాక్రా మహిళలకు రుణా మాఫీ చేస్తా అన్నాడు. పావళ వడ్డి వస్తుందా. పావుల వడ్డి రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకనే రుణా మాఫీ జరుగడం లేదు అని ఎంపి అరవింద్ అన్నారు.మోడి అధికారంలోకి వచ్చిన తరువాత 12 కోట్ల ఇండ్ల నిర్మాణం చేసిండు.14?కోట్ల ఇండ్లలో టాయిలేట్ లు కట్టించిండు.20 కోట్ల కుటుంబాలకు 5 లక్షల కింద ఆరోగ్య బీమా ఇస్తున్నారు. జీరో అకౌంట్ బ్యాంక్ లలో ఒపెన్ చేయించారు. దయా చేసి.. కార్పొరేటర్లను ఇద్దరు ఎమ్మెల్యేలను గెలిపించారు. నన్ను రెండు సార్లు మెజార్టీతో గెలిపించారు. బిజేపిని అశీర్వాదించాలి.. రానున్న రోజుల్లో బిజేపిని అశీర్వాదించాలని ఎంపి అరవింద్ పిలుపు నిచ్చారు. ఈ కార్నర్ మిటింగ్ లో బిజేపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారీ, పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, బిజేపి మహిళ నేత స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు బంటు రాము, సుమిత్ర తదితరులు ఉన్నారు.

## మహిళాలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### టీ జీ ఎం డీ సీ చైర్మన్ ఈరవత్రి అనిల్

భీమ్ గల్, బతుకమ్మ :మహిళా సంఘాల ద్వారా మహిళాలకు బ్యాంక్ ద్వారా వడ్డీ లేని ఋణలను అందించి మహిళా లను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. మండల కేంద్రంలోని సహస్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కానిస్టెన్సీ లెవల్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ఉచితంగా మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ కలెక్షన్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ 2 కోట్ల 33 లక్షల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, జిల్లా పరిషత్ సీఈఓ సాయగౌడ్, భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బోదిరే లావణ్యస్వామి సంటి లతనరసయ్య కౌన్సిలర్లు పర్శ కుశలత, ఆరెపల్లి శ్రీజ, నాగేంద్ర, సంగ్యా నాయక్, సర్పంచ్లు ఆరిగేల జనార్దన్, కుంట రమేష్, వన్నెల జనార్దన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, పర్శ అనంత్ రావు మహిళా నాయకురాలు కల్పన, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీఓ సంతోష్ కుమార్, అన్ని మండలాల ఏపీవోలు, ఏపీఎం లు ఇతర సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన సమీకరణ సభను విజయవంతం చేయాలి

### ఎంపీ అర్వింద్



కామారెడ్డి, బతుకమ్మ :ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలో భాగంగా మే 10 న పరేడ్ గ్రౌండ్లో జరిగే జన సమీకరణ సభ ను విజయవంతం చేయాలని ఎంపీ అర్వింద్ అన్నారు. ఈ విషయమై శనివారం కామారెడ్డి జిల్లా పదాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులకు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మాజీ శాసనసభ్యులు సైదిరెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజులు, జుక్కల్ మాజీ శాసన సభ్యురాలు అరుణాతార, మాజీ జిల్లా అధ్యక్షులు బాణాల లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సకాలంలో వడ్లు కొనకపోతే ఎర్రజోన్న ఉద్యమం తరహాలో ఆందోళన చేస్తాం

సకాలంలో ప్రభుత్వం రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేయకపోగా తీవ్ర జాప్యం చేస్తున్నందున శనివారం ఉదయం జాతీయ రహదారి 63 పై ధర్నాకు దిగారు. ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని హమాలీల కొరత లేకుండా చూడాలని అలాగే రైతులు పండించిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనాలని అలాగే రైస్ మిల్లల్లో వెంటనే వరిని దించుకోవాలని రైతు నాయకులు అల్లూరి గంగారెడ్డి, పాలేపు రాజు, నచ్చు చిన్నారెడ్డి లు డిమాండ్ చేశారు.. మే నెలలో అకాల వర్షాలు పడే ప్రమాదం ఉందని ఆరుగాలం పండించిన పంట వర్షానికి తడిచి నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి దొడ్డు వడ్ల తో సహా సన్నవరిని తరువు లేకుండా కొనాలని తెలిపారు. లేనిపక్షంలో ఈ ధర్నాని తీవ్ర స్థాయికి తీసుకెళ్లి ఎర్ర జొన్న ఉద్యమం తరహాలో మళ్లీ వరి రైతులమంతా ఉద్యమిస్తామని హెచ్చరించారు